ఫరిశ్తా మాసము **01.10.2016**

## ఫరిశ్తా వారము - 1

**1. స్వమానము –** నేను బ్రహ్మాబాబా సమానంగా ఫరిశ్తాను.

**2. యోగాభ్యాసం –**

**1.** నేను బ్రహ్మాబాబా సమానంగా డబుల్ లైట్ ఫరిశ్తాను... దేహ భానమూ లేదు... ఎముకల గూడూ లేదు... కేవలం ప్రకాశమే ప్రకాశము... నేను కూడా ప్రకాశ శరీరధారిని, ఇతరులు కూడా ప్రకాశ శరీరధారులు... అవ్యక్త వతనం క్రిందకు దిగి వచ్చిందా అన్నట్లుగా ఉంది...

**2.** రోజంతటిలో అనేకసార్లు వతనానికి వెళ్ళి సంపూర్ణ బ్రహ్మాను చూడండి... వారి వద్ద కూర్చోండి... వారితో ప్రేమతో కూడిన సంభాషణ చెయ్యండి – 'ప్రియమైన బాబా! మీరు అవ్యక్త ఫరిశ్తాగా ఎలా అయ్యారు? నేనూ అలా అవ్వాలంటే ఏ పురుషార్థం నేను చెయ్యాలి?? ఓ మధురమైన బాబా... ఓ ప్రియమైన బాబా... ఇప్పుడు నేను కూడా శీఘ్రాతిశీఘ్రంగా మీ సమానంగా అయిపోవాలి, మనసులో ఇదొక్కటే కోరిక మిగిలి ఉంది...'

**3.** రోజూ ఉదయం లేవగానే ఇలా అనుభవం చెయ్యండి – నేను ఫరిశ్తాను, పైనుండి ఈ దేహంలోకి వచ్చాను. నేను ఈ దేహంలో అవతరించిన ఫరిశ్తాను. నా ప్రతి అంగము నుండి పవిత్రమైన వైబ్రేషన్లు వ్యాపిస్తున్నాయి... ఇవి పూర్తి సృష్టిని పవిత్రంగా చేస్తున్నాయి...

**4.** తమ ఫరిశ్తా స్వరూపం ద్వారా వతనంలోకి వెళ్ళి స్వయాన్ని బాప్‌దాదా యొక్క సర్వశక్తుల కిరణాలతో ఛార్జ్ చేసుకుని వాటిని తిరిగి ప్రపంచంలోని భిన్న భిన్న స్థానాలకు వెళ్ళి సకాశ్‌గా ఇవ్వండి...

**3. ధారణ - డబుల్ లైట్ స్థితి**

– బ్రహ్మాబాబా తమ భారాన్నంతా శివబాబాకు అర్పించి ఎల్లప్పుడూ డబుల్ లైట్‌గా ఉండేవారు... ఎవరైతే బ్రహ్మాబాబా సమానంగా ఫరిశ్తాగా అవ్వాలనుకుంటున్నారో వారు కూడా డబుల్ లైట్‌గా ఉండటం నేర్చుకోవాలి...

– 'ఎవరైతే 'నేను' నుండి ముక్తులై నిమిత్తంగా, నిర్మాణంగా కర్మలు చేస్తారో వారే డబుల్ లైట్‌గా ఉంటారు.'

– 'ఎవరైతే స్వయాన్ని ఈ పాత ప్రపంచంలో అవతరించిన అవతారమూర్తిగా, అతిథిగా భావిస్తారో వారే డబుల్ లైట్‌గా ఉంటారు.' **– శివ భగవానువాచ**

**4. చింతన -**

– ఒకవేళ నేను బ్రహ్మాబాబా సమానంగా ఫరిశ్తానైతే – నేను ఎలా ఉండాలి అని స్వ వర్ణన వ్రాయండి.

**5. కర్మయోగుల కొరకు –** ప్రియమైన కర్మయోగుల్లారా! ప్రియమైన బాబా మనకు ఎంతో కాలంగా సంపన్నత మరియు సంపూర్ణత కోసం డేట్‌ను ఫిక్స్ చెయ్యమని చెప్తూ ఉన్నారు. వారు మనకు అల్ప వ్యవధి కోసం హోమ్‌వర్కులను ఇస్తూ మనల్ని ముందుకు కూడా తీసుకువెళ్తున్నారు. ఇక మనమెంత దృఢత్వంతో, సమర్పణతో బాప్‌దాదా ఇచ్చిన హోమ్‌వర్కును చేసి సంపూర్ణతను సమీపిస్తామన్నది మన మీద ఆధారపడి ఉంది. రండి, ఈ మాసంలో మనం బాబా సమానంగా అయ్యే హోమ్‌వర్కును పూర్తి చెయ్యడానికి పూర్తి కృషిని చేద్దాము.